జిల్లా కేంద్రంలో తమిళ నాడు అక్రమ కంపెనీ

- అధిక వడ్డీ ఆశ చూపించిన వైనం
- చట్ట విరుద్ధంగా డిపాజిట్లు
- ఒకరిపై కేసు నమోదు, రిమాండ్‌కు తరలింపు
- వివరాలు వెల్లడించిన నిజామాబాద్ ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి

వినాయక్‌నగర్, జనవరి 18: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మెడీలైఫ్ పేరుతో వెలిసిన తమిళనాడుకు చెందిన ఓ సంస్థ అక్రమ మల్టీ లెవెల్ బిజినెస్, చట్ట విరుద్ధమైన డిపాజిట్, అధిక వడ్డీ, కమీషన్ చెల్లింపునకు పాల్పడిన కంపెనీలో ఒకరిపై కేసు నమోదు చేసి శనివారం అరెస్టు చేసిన్నట్లు నిజామాబాద్ ఏసీపీ ఎల్.రాజా వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నెలకొల్పిన ఈ సంస్థ తమిళనాడు-తిరుచిరాపల్లికి సంబంధించిన వాళ్లు డబ్బులు డిపాజిట్ చేసుకొని, తిరిగి ఇవ్వమని అడిగినా ఇవ్వడం లేదని, చైన్ సిస్టమ్ ద్వారా కమీషన్లు ఇస్తూ అక్రమ వ్యాపారం చేస్తున్నారని తమకు వచ్చిన సమాచారం మేరకు నగర సీఐ శ్రీనివాస్‌రాజ్ ఆధ్వర్యంలో ఫోర్త్ టౌన్ ఎస్సై శ్రీకాంత్ కంపెనీ యాజమాన్యంపై, వారి తరపున మార్కెటింగ్ చేస్తున్న వారిపైన చీటింగ్ అక్రమ డిపాజిట్, మనీ సర్క్యులేషన్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశామన్నారు. ఈ కంపెనీ వారు అమాయకులైన వారి ఆర్థిక బలహీనతలను అవకాశంగా తీసుకుని వారి నుంచి రూ.10 వేలు డిపాజిట్ చేయాలని, ఆ డిపాజిట్లపై మొదటి వారానికి 4 శాతం కమీషన్ చొప్పున ఇస్తామని నమ్మించారని పేర్కొన్నారు. 4 వేల రూపాయల చొప్పున 52 వారాలు పూర్తిగా కమీషన్ ఇస్తామని చెప్పి చైన్ సిస్టమ్ స్కీమ్‌లో మెంబర్లుగా జాయిన్ చేయించి ఆగస్టు 2024 వరకు కమీషన్ ఇచ్చారన్నారు. తరువాత రూల్స్ ఒప్పు కోవడం లేదని, పాత మెంబర్ల డిపాజిట్ల పైన, కొత్తగా వచ్చే డిపాజిట్లపైన మినిమం రూ.లక్ష డిపాజిట్ చేయాలని సూచించారని వెల్లడించారు. ఇలా ఇప్పటి వరకు 400 మంది అమాయక ప్రజల నుంచి దాదాపు ఏడాది నుంచి సుమారు రూ.3 కోట్లకు పైగా అక్రమంగా డిపాజిట్ చేయించినట్లుగా తెలుస్తున్నదని ఏసీపీ పేర్కొన్నారు. దీనిపై విచారణ నిర్వహించి కంపెనీకి సంబంధించిన పేమెంట్స్, అకౌంట్ల సమాచారం సేకరించి కంపెనీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్.సాగర్‌ను అరెస్టు చేసి, శనివారం రిమాండ్‌కు పంపించినట్లు పేర్కొన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ సగయ రాజ్ కుమార్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ రవి చంద్రన్ ఇంకా బాధ్యులైన ఇతరుల పైన విచారణ నిర్వహిస్తున్నట్లు ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి తెలియజేశారు. ప్రజలు ఆకర్షణీయమైన ఉచితాలకు, అధిక వడ్డీలకు ఆశ పడి తమ కుటుంబం, పిల్లల కోసం కష్టపడి సంపాదించిన డబ్బును అక్రమ సంస్థల్లో డిపాజిట్ చేయవద్దన్నారు. డిపాజిట్ చేసే ముందు ఆ కంపెనీకి సంబంధించిన డాక్యుమెంట్స్, చట్ట బద్ధతలను తెలుసుకోవాలని పోలీస్ శాఖ తరపున కోరుతున్నామని ఏసీపీ పేర్కొన్నారు.

మహిళ దారుణ హత్య

మోపాల్(ఖలీల్‌వాడి), జనవరి 18: మహిళ దారుణ హత్యకు గురైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోపాల్‌కు చెందిన జంగం విజయ ఏడు నెలల క్రితం కనిపించకుండా పోయింది. కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె మృతదేహాన్ని మోపాల్ నుంచి మంచిప్పకు వెళ్లే రోడ్డులో కల్వర్టు కింద శనివారం గుర్తించారు. పూర్తిగా కుళ్లిపోవడంతో అస్థి పంజరాన్ని జేసీబీ సహాయంతో తీయించారు. చిట్టి డబ్బుల విషయంలో ఆమెను హత్య చేసినట్లు కుటుంబీకులు అనుమానం వ్యక్తం చేశారు.ఘటనా స్థలాన్ని ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి, సీఐసురేశ్‌కుమార్,ఎస్సైయాదగిరి పరిశీలించారు.

అటవీ భూమిని చదును చేస్తున్న ట్రాక్టర్ సీజ్

ఇందల్వాయి, జనవరి 18 : అడవిలో ఎలాంటి అనుమతులు లేకుండా భూమి చదును చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని రేంజ్ కార్యాలయానికి తరలించి సీజ్ చేసినట్లు ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవిమోహన్ భట్ పేర్కొన్నారు. రేంజ్ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం వెల్లడించారు. ఇందల్వాయి రేంజ్ పరిధిలోని ధర్పల్లి సెక్షన్‌లోని గుడితండా, మద్దుల్ అటవీ ప్రాంతంలో శనివారం వేకువజామున గుడితండాకు చెందిన మెగావత్ రాందాస్ అదే తండాకు చెందిన మెగావత్ దేవీదాస్ ట్రాక్టర్‌ను తీసుకుని అడవిలో ఎకరం వరకు అక్రమంగా భూమిని చదును చేస్తున్నారని, ఇందల్వాయి డిప్యూటీ రేంజ్ అధికారి తుకారాం రాథోడ్‌కు సమాచారం వచ్చింది. వెంటనే సిబ్బందితో అక్కడికి వెళ్లి పరిశీలించగా ట్రాక్టర్‌తో చదును చేస్తుండగా పట్టుకుని రేంజ్ కార్యాలయానికి తరలించారన్నారు. విషయం ఉన్నతాధికారులకు చేరవేశామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ట్రాక్టర్‌ను పట్టుకుని ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేశామని చెప్పారు. రాందాస్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని రేంజ్ అధికారి రవిమోహన్ భట్ వివరించారు. ఈ దాడిలో హోన్నాజీపేట్ సెక్షన్ అధికారి భాస్కర్, బీట్ అధికారులు ఖదీర్, దిలీప్, ప్రశాంత్, బేస్ క్యాంపు సిబ్బంది గణేశ్, విలాస్, ప్రవీణ్ తదితరులున్నారు.

మురికి కాలువలో పసిగుడ్డు మృతదేహం

- కండ్లు తెరిచి లోకాన్నైనా చూడని శిశువు

వినాయకనగర్, జనవరి 18 : నిజామాబాద్ నగర శివారులోని అర్సపల్లి పరిధిలో ఓ నవజాత మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు పారేసిన హృదయ విదారకమైన ఘటన శనివారం వెలుగు చూసింది. కండ్లు తెరచి లోకాన్నైన చూడని అభంశుభం తెలియని ఆ పసిగుడ్డును నిర్దాక్షణంగా డ్రైనేజీ పాలు చేశారు ఎవరో కసాయిలు. ఈ దృశ్యాన్ని చూసిన చుట్టు పక్కల జనాలు అయ్యోపాపం ఎంత దారుణం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఆరోటౌన్ ఎస్సై మహేశ్ వెల్లడించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అప్పుడే పుట్టిన ఒక నవజాత మగ శిశువును స్థానిక భగత్‌సింగ్ కాలనీలో ఉన్న మురికి కాలువలో పారవేశారని సమాచారం అందుకున్న ఎస్సై , సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి, శిశువును బయటికి తీయించి, ప్రభుత్వ దవాఖాన మార్చురీకి పంపించారు. ఈ ఘటనపై చుట్టు పక్కల విచారించినాఎలాంటి సమాచారం అందలేదు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిశువుకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిస్తే ఆరోటౌన్ పోలీసులకు గాని లేదా 87126-59848 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్సై సూచించారు.

నిరంతర ప్రక్రియగా సంక్షేమ పథకాల అమలు

- అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఇతర పథకాల వర్తింపు
- కలెక్టర్లతో వీసీలో మంత్రులు, సీఎస్ వెల్లడి

కంఠేశ్వర్, జనవరి 18 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26 నుంచి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలను రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి వర్తింపజేస్తామని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి స్పష్టం చేశారు. శనివారం రాత్రి రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతర ప్రక్రియగా అమలు చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఆయా పథకాల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించామని గుర్తు చేశారు. వాటికి సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామంలో అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయన్నారు. ఇంకనూ ఎవరైనా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాల కోసం దరఖాస్తు చేసుకోనట్లయితే, అలాంటి వారు కూడా ప్రస్తుతం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించనున్న గ్రామసభల్లో కూడా ఆర్జీలు సమర్పించవచ్చని వారు పేర్కొన్నారు. అర్హులైన చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమ పథకాలు వర్తింపజేసే కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. తమకు ఆహార భద్రత కార్డు రాలేదని ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, ఇతర పథకాలు అందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని వివరించారు. ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తు చేసుకునే వారి నుంచి ఆర్జీలు స్వీకరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు మంత్రులు, సీఏ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్ అంకిత్, కిరణ్‌కుమార్, డీఆర్‌డీవో సాయాగౌడ్, డీఎస్‌వో అరవింద్‌రెడ్డి, సివిల్ సప్లయీ డీఎం రాజేశ్వర్, జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ పాల్గొన్నారు.



సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | మీరజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి | ఎఎంఆర్ - మౌలాలి
PVR గలేరియా - పంజాగుట్ట | ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR పివిఆర్ - మూసారంబాగ్ | ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
CCPL - మల్కాజ్‌గిరి | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
మంత్రామాల్ - అత్తాపూర్ | టివోలి - సికింద్రాబాద్
సుధ - శాలిబండ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి | షా కాంప్లెక్స్ - చింతల్
ఐనాక్స్ - బంజారాహిల్స్ | ప్లాటినమ్ - అమీర్‌పేట్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | స్కైమాల్ - సనత్‌నగర్
ఎం.పి.మాల్ - కాచిగూడ | ప్లాటినమ్ - గచ్చిబౌలి
సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ | సినీమార్ట్ - ఆర్.సి.పురం
అశోక ఎ/సి - వై.జంక్షన్ | జెపి ఎ/సి - చందానగర్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

THE KING OF SANKARANTHI
BLOCK BUSTER HUNTING
విజయవంతమైన 2వ వారం

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | మీరజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి | ఎఎంఆర్ - మౌలాలి
PVR గలేరియా - పంజాగుట్ట | ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR పివిఆర్ - మూసారంబాగ్ | ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
CCPL - మల్కాజ్‌గిరి | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
మంత్రామాల్ - అత్తాపూర్ | టివోలి - సికింద్రాబాద్
సుధ - శాలిబండ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి | షా కాంప్లెక్స్ - చింతల్
ఐనాక్స్ - బంజారాహిల్స్ | ప్లాటినమ్ - అమీర్‌పేట్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | స్కైమాల్ - సనత్‌నగర్
ఎం.పి.మాల్ - కాచిగూడ | ప్లాటినమ్ - గచ్చిబౌలి
సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ | సినీమార్ట్ - ఆర్.సి.పురం
అశోక ఎ/సి - వై.జంక్షన్ | జెపి ఎ/సి - చందానగర్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

BLOCK BUSTER
PONGALUU
నేడే చూడండి

సంక్రాంతికి వస్తున్నాం
AN ANIL RAVIPUDI FILM
PRODUCER SHIRISH
BHEEMS CECIROLEO SAMEER REDDY A S PRAKASH TAMMIRAJU REAL SATISH
S KRISHNA, G ADHINARAYANA NARENDRA LOGISA BHANU VAMSI-SEKHAR

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SVC CINEMAS యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్
Dolby Atmos 4k Laser Projection
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | మీరజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి | ఎఎంఆర్ - మౌలాలి
PVR గలేరియా - పంజాగుట్ట | ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR పివిఆర్ - మూసారంబాగ్ | ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
CCPL - మల్కాజ్‌గిరి | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
మంత్రామాల్ - అత్తాపూర్ | టివోలి - సికింద్రాబాద్
సుధ - శాలిబండ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి | షా కాంప్లెక్స్ - చింతల్
ఐనాక్స్ - బంజారాహిల్స్ | ప్లాటినమ్ - అమీర్‌పేట్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | స్కైమాల్ - సనత్‌నగర్
ఎం.పి.మాల్ - కాచిగూడ | ప్లాటినమ్ - గచ్చిబౌలి
సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ | సినీమార్ట్ - ఆర్.సి.పురం
అశోక ఎ/సి - వై.జంక్షన్ | జెపి ఎ/సి - చందానగర్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో